# టైం బౌండ్ ప్రమోషన్లలో ఎస్.సి/ఎస్.టి. రిజర్వేషన్లు - వాస్తవాలు

నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగులకు రిజర్వేషన్లు లేకుండా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ చేసిందని ఎన్ఎఫ్టిఇ వాదిస్తోంది. నిజాలేమిటో పరిశీలిద్దాం.

*గతం*

1. 1993లో అమలులోకి వచ్చిన ఓటిబిపి అమలువల్ల అప్పటిదాకా 12 సంవత్సరాలకే ప్రమోషన్లు వస్తున్న ఎస్.సి/ఎస్.టి ఉద్యోగులకు అన్యాయం జరిగి 4 సంవత్సరాలు ఆలస్యంగా 16 సంవత్సరాలకు ప్రమోషన్ వచ్చే పరిస్థితి ఏర్పడింది.
2 .ఈ అన్యాయాన్ని నివారించాలని 1988లో ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు ఆదేశించినందున, 16 సంవత్సరాల ప్రమోషన్ వచ్చినవారిలో ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగుల రిజర్వేషన్ కోటా కన్నా ఎంతమంది తక్కువ ఉంటే అంతమంది ఎస్.సి./ ఎస్.టి. ఉద్యోగులకు 16 సంవత్సరాల సర్వీసు పూర్తికాక ముందే ఓటిబిపి ప్రమోషన్ ఇచ్చే విధానం అమలులోకి వచ్చింది.
3. ఈ ఒక్క కేసులో మినహా ఏ ఇతర కేసులలోనూ సుప్రీంకోర్టు టైం బౌండు ప్రమోషన్లలో రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు. ఐటిఐలో టైంబౌండు ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుకు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది.
4. ఎన్ఎఫ్టిఇ-ఎఫ్ఎన్టిఓ సంతకాలు చేసి 1,60,000 పోస్టుల రద్దుకు అంగీకరించి అమలైన 1999లో కూడా ఓటిబిపి/ బిసిఆర్ రీస్ట్రక్చర్ క్యాడర్ ప్రమోషన్లు ఇచ్చే ఒప్పందంలో ఎస్.సి/ఎస్.టి. రిజర్వేషన్లు లేవు.
5. ఎ.సి.పి. ప్రమోషన్లలో 12/24 సంవత్సరాలకు టైంబౌండు ప్రమోషన్లు ఇచ్చే స్కీములో కూడా ఎలాంటి ఎస్.సి/ఎస్.టి. రిజర్వేషన్లు లేవు.
6. ఎన్ఎఫ్టిఇ-ఎఫ్ఎన్టిఓ డిఓటిలో పూర్తికాలం గుర్తింపు యూనియన్లుగా వున్నాయి. బిఎస్ఎన్ఎల్లో ఎన్నడూ టైంబౌండు ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుకోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదు.

## *ఎగ్జిక్యూటివ్ల ప్రమోషన్ విధానంలో ఏమి వుంది?*

18.1.2007 బిఎస్ఎన్ఎల్లోని ఎగ్జిక్యూటివ్లకు అమలులోకి వచ్చిన కొత్త టైంబౌండు ప్రమోషన్ పాలసీలో ఈ ప్రమోషన్లకు పోస్టులతో నిమిత్తం లేనందున రిజర్వేషన్లు వర్తించవని వుంది. అయినప్పటికీ ఎస్సి/ఎస్టి ఉద్యోగులకు కన్సెషన్గా టైంబౌండ్ ప్రమోషన్ అర్హత విషయంలో స్టాండర్డ్సు సడలింపును అనుమతించింది.

## *బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి*

22.3.2010న ఉత్తర్వులు జారీచేయబడ్డ నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో కూడా టైంబౌండు ప్రమోషన్లలో పోస్టులతో నిమిత్తం లేనందున, పోస్టుల ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్ రూల్సు వర్తించవని కనుక ఎస్.సి/ఎస్.టి ఉద్యోగలకు సడలింపు అర్హత కల్పించబడుతుంది. ఇంతేకాకుండా ఎస్.సి/ఎస్.టి. ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన రక్షణలన్నీ అమలుచేయ బడతాయని హామీని ఉత్తర్వులలో పేర్కొనబడింది.

1983, 1988, 1999లలో ఎన్ఎఫ్టిఇ చేసుకున్న ఒప్పందాలలో సైతం ప్రమోషన్లలో ఎస్.సి/ఎస్.టి ఉద్యోగులకు ఎలాంటి రిజర్వేషన్లు లేవనీ, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి వల్ల ఎన్ఇపిలో అర్హత విషయంలో ఎస్సీ/ఎస్టీలకు సడలింపు కల్పించేలా చేసిందనీ అర్థమవుతోంది. ఎన్ఇపిలో ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు కాలపరిమితిలో సడలింపు కోసం బిఎస్ఎన్ఎల్ ఇయు డిమాండ్ చేసింది.

## *ప్రమోషన్ ఫలితాల తర్వాత రిలాక్స్డ్ మార్కులతో ఎస్సీ/ఎస్టీలకు రెవ్యూ/బిఎస్ఎన్ఎల్ఇయు కృషి*

ప్రమోషన్ పరీక్షల ప్రకటన తర్వాత రాజ్యాంగం కల్పించిన విధంగా రిలాక్స్డ్ మార్కులు కలిపి రెవ్యూ జరిపి ఎస్.సి./ ఎస్.టి. ఉద్యోగులకు వెసులుబాటు కల్పించేలాగు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి చేసింది. దీని ఫలితంగా జెఓఏ/టిఎమ్/టిటిఎ పరీక్షా ఫలితాల తర్వాత ఎలాంటి ఆలస్యం లేకుండా ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగులకు రిలాక్స్డ్ మార్కులు కలిపి ఫలితాలు ప్రకటించబడ్డాయి.

### ఎస్.టి./ఎస్.సి. ఉద్యోగులకు ప్రమోషన్ పరీక్షలలో మార్కులు మరింత సడలింపుకై కృషి చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

1977నాటి డిఓపిటి రూల్సు ప్రకారం ఎస్.సి./ఎస్.టి.ల కోసం ఉన్న పోస్టుల భర్తీ కోసం ఎస్.సి/ఎస్.టి. ఉద్యోగులు పరీక్ష వ్రాసిన తర్వాత అర్హత మార్కుల సడలింపు ఎస్.సి./ఎస్.టి. పోస్టులు భర్తీ అయ్యేదాకా చేయాలని వుంది. అయితే ఇందుకు విరుద్ధంగా బిఎస్ఎన్ఎల్ జెటిఓ/జెఎఓ పరీక్షలలో ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగులకు కనీసం 30%/35% మార్కులు రావాలనీ, టిఎమ్/టిటిఎ పరీక్షలలో కనీసం 15%/20% మార్కులు రావాలనీ నిర్దేశించింది. ఈ విధంగా డిఓపిటి ఉత్తర్వులను బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు బేఖాతరు చేసిందనీ బిఎస్ఎన్ఎల్ఇయు నేషనల్ కౌన్సిల్‌లో తీవ్ర నిరసన తెలియజేసింది. డిఓపిటి ఉత్తర్వుల ప్రకారం ఎస్.సి./ఎస్.టి. పోస్టులు భర్తీ అయ్యేవరకూ మార్కుల రిలాక్సేషన్ అమలుచేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయం పరిశీలించడానికి మేనేజ్‌మెంటు అంగీకరించింది.

### ప్రైవేటీకరణకు సూత్రప్రాయంగా అంగీకరించిన ఎన్ఎఫ్‌టిఇ - ఎఫ్ఎన్‌టిఓ సామాజిక న్యాయం కోసం పోరాడలేవు

బిఎస్ఎన్ఎల్ ఏర్పడే సమయంలో కుదుర్చుకున్న ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ బిఎస్ఎన్ఎల్ ప్రైవేటీకరణను సూత్రప్రాయంగా అంగీకరించాయి. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలలో ఇష్టముంటే పాల్గొనండి లేకుంటే లేదని చెప్పి ఎన్ఎఫ్‌టిఇ సమ్మె వైఫల్యానికి కృషి చేస్తుంది. కాబట్టి ఎన్ఎఫ్‌టిఇకి ఓటేయడమంటే ప్రైవేటీకరణకు దారితీయడమే. బిఎస్ఎన్ఎల్ ప్రైవేటుపరమైతే రిజర్వేషన్లు వుండవు. కనుక బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవడం ద్వారా సామాజిక న్యాయం అమలుకు కృషి చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను బలపరుద్దాం.

# 16.4.2013న జరుగబోయే గుర్తింపు యూనియన్ ఎన్నికలలో సీరియల్ నెం. 9 పై సెల్‌ఫోన్ గుర్తుకు ఓటేద్దాం! బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకుందాం!

BSNLEU

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**జిల్లా శాఖ**

**ఎన్నికల తేది 16-4-2013** **ఎన్నికల గుర్తు - సెల్ ఫోన్**

| | | |
|---|---|---|
| 9 | బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ (బిఎస్ఎన్ఎల్ ఇయు) |  |